తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, సెప్టెంబర్ 14, 2025 | సంపుటి-1 సంచిక-273 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

## చందలా పూర్ లిఫ్ట్ పనులు ప్రారంభించాలి

- ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి
- ఘన్ పూర్ పంప్ హౌస్ ప్రారంభానికి సిద్ధం చేయాలి..
- గోపులపూర్, కస్తూరి పల్లి చెక్ డ్యామ్ పనులు ప్రారంభించాలి
- వచ్చే యాసంగి పంటకు శాశ్వత కాలువల నిర్మాణం చేపట్టాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమీక్షా

10











# ధాతృత్వానికి నిలువుటద్దం.. జగ్గారెడ్డి!

### అభినవ దానకర్ణుడుగా గుర్తింపు

- మాస్ లీడర్‌లో దాగున్న మానవత్వం
- ఆపదలో ఉన్నవారికి అభయహస్తంగా...
- క్యాన్సర్ బాధితులకు నేనున్నానంటూ అభయం
- సాయం కోరివచ్చిన వారికి పెద్దన్నలా అండ
- జగ్గారెడ్డి ధాతృత్వాన్ని కొనియాడుతున్న ప్రజలు
- ఇతర జిల్లాల వారికీ సాయం చేస్తున్న జగ్గారెడ్డి

వివరాలు 3లో

సంగారెడ్డి జిల్లా అనగానే రాజకీయ నేతల్లో ముందుగా గుర్తొచ్చేది తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి పేరు మాత్రమే. అటు ఫైర్ బ్రాండ్‌గా, ఇటు ధాతృత్వానికి మరో పేరుగా నిలిచారు. సంగారెడ్డి నియోజకవర్గంలో మాస్ లీడర్‌గా పేరుగాంచిన జగ్గారెడ్డి అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తుంటారు. సామాన్య ప్రజలతో నిత్యం మమేకమై తనను ఆదుకోవాలని వచ్చిన పేదవారికి లేదనకుండా ఆర్థికంగా, సామాజికంగా రెండు చేతులా సాయం అందించే మనస్తత్వం కలిగిన నేతగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఆపన్నహస్తంగా మారి చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. కంటి చూపు లేక బాధపడుతున్న చిన్నారికి తాజాగా ఏడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి పెద్దన్నగా జగ్గారెడ్డి మారారు. రాజకీయంగా ఫైర్ బ్రాండ్‌గా కాంగ్రెస్ పార్టీలో పేరుగాంచిన జగ్గారెడ్డికి మరో కోణం కూడా ఉంది. అదే అధ్యాత్మిక చింతన. భక్తిపారవశ్యంతో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేపట్టడంలో జగ్గారెడ్డి ముందుంటారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో జాతరలు, శ్రీరామ కళ్యాణం, దసరా, బతుకమ్మ పండగలను ఎంతో ఘనంగా నిర్వహించడంలో జగ్గారెడ్డి దిట్ట. ఇందుకు అయ్యే ఖర్చంతా కూడా ఆయనే భరించడం విశేషం.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



కూతురును హతమార్చిన

## తల్లి అరెస్టు

- పోలీసుల అదుపులో నిందితులు
- రిమాండ్ కు తరలింపు
- డీఎస్పీ నరేందర్‌గౌడ్

8

## అప్రమత్తంగా ఉండాలి

- రానున్న 48 గంటల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు
- విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్త
- నీటి ప్రవాహం ఉన్నచోట ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

8



## జిల్లాలో తగిన డెంగ్యూ కేసులు

- సత్ఫలితాలు ఇస్తున్న జ్వర సర్వేలు
- అధికారుల అవగాహన కార్యక్రమాలు
- డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ నాగ నిర్మల

8

## రాజీయే రాజమార్గం

- లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం
- లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు
- జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత

7

# వరుస దొంగల ముఠా దండయాత్ర



▪ ప్రజల ఆందోళన-భద్రతపై సవాలు

**హత్నూర, సెప్టెంబర్ 13,(సిరి న్యూస్) :** దొంగలను పట్టుకోవడంలో విఫలమైతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజల నుంచి వ్యాపారస్తుల వరకు ఎవరికీ కంటిమీద కొనుపు లేకుండా చేస్తున్నాయి. హత్నూర మండలంలో దౌల్తాబాద్, కొన్యాల, గోవిందరాజు పల్లి, వడ్డేపల్లి చుట్టుపక్కల గ్రామాలలో వరుస చోరీలతో దొంగల ముఠా అందిన కాడికి దోచుకుపోతున్నారు. పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా చోరీలు కొనసాగించు తుండడం తో జనం ఆందోళన చెందుతున్నారు. పల్లెల్లో మరో అడుగు ముందుకు వేసి చోరీలకు పాల్ప డుతున్నరు. ఇళ్లకు ఇల్లు లు లూటీ చేసే స్తున్నారు. వీధుల్లో రెక్కిళ్లు నిర్వహిస్తూ తాళాలు వేసిన ఇండ్లను, దుకాణాలను టార్గెట్ చేస్తున్నారు. చోరీ కలలు ప్రదర్శి స్తున్నారు. ఇళ్లల్లో బీరువాల్లో, వ్యాపార సముదాయాల్లో ఉన్న గల్ల పెట్టెలను దోచేస్తున్నారు. అప్రమత్తం అయ్యేలోపే అంత ఖాళీ చేసేస్తున్నారు. చివరకు పోలీ సులకు ఆశ్రయిస్తున్నారు బాధితులు , మండలంలో చోరీ ఘటనను నిత్య కృత్యంగా మారాయి వరుస చోరీలు జరుగుతున్న పోలీసులు కేసులు అయితే నమోదు చేస్తున్నారు. గాని వాటిని చెదిరించడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. ప్రశాంతత కోసం పేరుగాంచిన హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామం ప్రస్తుతం దొంగతనాల అలకల కారణంగా యథావిధిగా ఉద్రిక్తతకు లోనైంది. ఈ ప్రాంతంలో గత కొన్ని నెలలుగా దొంగతనాలు అణచివేతకు రాకుండా రోజురోజుకూ కొత్తగా పెరుగుతూ, గ్రామ ప్రజల మానసిక స్థితిని ప్రభావితం చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, బంగారం ఆభర ణాలు,సోమవారం సంతలో సెల్ ఫోన్లు, కిరాణా షాపుల్లో నగదు చోరీలు ప్రధానంగా జరుగుతున్నవి. దాదాపు ప్రతి రోజు నూతన దొంగతన కేసులు వెలుగు లోకి వస్తుండడంతో ప్రజలలో భయభ్రాంతి నిత్యం పెరుగుతోంది.



## దొంగతనాల వరుస – ఇంతకు ముందు అపూర్వం

దౌల్తాబాద్ గ్రామంలోని వృద్ధులు, చిన్న వ్యాపార స్తులు పెద్ద ఎత్తున చోరీలకు గురవుతున్నారు. గత నెలలోనే గ్రామంలోని ఒక కిరాణా షాప్ నుండి నగదు, ఇంట్లో నుండి బంగారం విలువైన వస్తువులు చోరీ అయ్యాయని సమాచారం. ఇదే విధంగా, పలు వ్యక్తుల ద్విచక్ర వాహనాలు చోరీ అయి బయటలపడ్డాయి. ద్విచక్ర వాహనాలలో పెట్రోల్, ట్రాన్స్పోర్ట్ వాహనా లలో నుంచి డీజిల్ చోరీ, స్వర్ణాభరణాలు దొంగిలింపు, పలుచోట్ల సీసీ కెమెరాలు ఉన్న తాళాలు పగలగొట్టి విశ్వ ప్రయత్నాలు, దౌల్తాబాద్ - కాసాల గ్రామాలలో కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లలో గోడలో,సీలింగ్ లో బిగించిన వైరింగ్ కరెంటు తీగలు కట్ చేసి దొంగలించడం ఒక ట్రెండ్ గా మారిపోయింది. ఈ ఘటనలు తీవ్రంగా పెరిగాయి. స్థానికులు చెబుతున్నా రుగా, "ఇలాంటి దొంగతనాలు ఇంతగా పెరిగినట్లు ఇంతకుముందు ఎప్పుడూ చూసినాం లే" అని మనస్తాపం వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి దౌల్తాబాద్ గ్రామంలో షమా కిరాణా సత్తార్ షాప్ వెనుక భాగాన నుచి వచ్చి ఇనుప రాడ్ లతో వచ్చి తాళాలు పగలగొట్టి దొంగతనానికి విశ్వప్రయత్నం చేశారు. గోవిందరాజు పల్లి లో ఎరువుల దుకాణంలో వెనుక భాగాన నుంచి రేకులను తొలగించి లోపలికి వెళ్లి నగదు తీసుకెళ్లారు. ఇలా రోజు రాజు కు దొంగత నాలు పెరిగిపోతున్నాయి. అధికారులు, పోలీసులు దృష్టి పెట్టి, దొంగలను పట్టుకోవాలని చర్యలు తీసుకో వాలని బాధితులు ఆరోపిస్తున్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయాలి

▪ వెంటనే పెన్షన్ పెంచి ఇవ్వాలి

▪ వీ.హెచ్.పీ.ఎస్ జిల్లా కార్యదర్శి పాండు

<



**నార్సింగి, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్)** : మండల కేంద్రంలో "వికలాంగుల హక్కుల పోరాట సమితి" (వీ.హెచ్.పీ.ఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథి గా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి పాండు హాజరయ్యారు. కార్యక్రమంలో వీ.హెచ్.పీ.ఎస్ మండల కమిటీని ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. వీ.హెచ్.పీ.ఎస్ మండల అధ్యక్షుడిగా ధర్మాకర్, ఉపాధ్యక్షు లుగా ముత్తాల శ్రీనివాస్, ర్యాల నరసిం హులు ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శి గా ఉబ్బరిగళ్ళ బాల రాజ్ ను ఎన్నుకున్నారు. వీ.హెచ్.పీ.ఎస్ మహిళా కమిటీ అధ్యక్షురా లిగా మస్రత్ బేగం, ఉపాధ్యక్షురాలిగా బైకరి పోశవ్వ, వీ.హెచ్.పీ.ఎస్ మండల కమిటీ ఇంచార్జి గా బోడ కుమార్ లను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 2 వేల పెన్షన్ ను 4 వేలు, 4 వేల పెన్షన్ 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ విషయంలో మోసం చేయడం ప్రభు త్వానికి తగదని అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల పైగా కుటుంబాలు పెన్షన్ పై ఆధార పడి జీవనం కొనసాగిస్తూ ఉన్నాయని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. గత పది సం. నుండి పెండింగ్ లో ఉన్న వృద్ధుల, వితంతు, ఒంటరి మహిళల, బీడి, చేనేత, గీత కార్మికుల, వికలాంగుల నూతన పెన్షన్ లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వీ.హెచ్.పీ.ఎస్ మండల కమిటీ నూతన అధ్యక్షుడు, సభ్యులు మాట్లాడుతూ తమ పై నమ్మకాన్ని ఉంచి తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వమని, వికలాం గుల, పెనన్ దారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని, అందుకు అందరూ సహకారం అందివ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో వీ.హెచ్.పీ.ఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుమార్, జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వరూప, ఎమ్.ఆర్.పీ.ఎస్ మండల అధ్యక్షుడు చీగుల పల్లి ప్రభాకర్ మాదిగ, ఇంచార్జి బోడ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

నారాయణఖేడ్ సెప్టెంబర్ 13 (సిరి న్యూస్): ఈనెల 17న దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 16న మెగా రక్తదాన శిబిరం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, జిల్లా కార్యదర్శులు రాజు రాథోడ్, అరుణ్ రాజ్ మండల, పట్టణ అధ్యక్షులు దశరథ్, రాజగౌడ్, శంకర్ పాటిల్, రాజశేఖర్ పాటిల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నరేంద్రమోడీ 75వ పుట్టినరోజు పురస్కరించుకొని ముందస్తుగా రక్తదాన కార్యక్రమం ఏర్పాటుకు పార్టీ కార్యకర్తలు, మోదీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొం టారని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు నాగశెట్టి పాటిల్,పట్నం మాణిక్, సాగుణాకర్, జ్ఞానేశ్వర్,రమేష్, అశోక్, వెంకటేష్, సాయందర్, మహేందర్ రెడ్డి,నాందేవ్,సురేష్ చాప్ట, రాజకుమార్,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు



# ధాత్రుత్వానికి నిలువుటద్దం జగ్గారెడ్డి!

## అభినవ దానకర్ణుడుగా గుర్తింపు

- మాస్ లీడర్‌లో దాగున్న మానవత్వం
- ఆపదలో ఉన్నవారికి అభయహస్తంగా...
- క్యాన్సర్ బాధితులకు నేనున్నానంటూ అభయం
- సాయం కోరివచ్చిన వారికి పెద్దన్నలా అండ
- జగ్గారెడ్డి ధాతృత్వాన్ని కొనియాడుతున్న ప్రజలు
- ఇతర జిల్లాల వారికీ సాయం చేస్తున్న జగ్గారెడ్డి







**(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్)** సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరోసారి ధాతృత్వాన్ని చాటుకున్నారు. నిత్యం పొలిటికల్ ప్రసంగాలు, ప్రత్యర్థి పార్టీలకు కౌంటర్లు ఇచ్చే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొత్త పాత్రలో కనిపించారు. నిజామాబాద్ లోని స్నేహ సొసైటీ కి చెందిన అంధుల పాఠశాలలో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ ఐదవ తరగతి చదువుతున్నాడు. తనకు మూడు సంవత్సరాల వయస్సులో అనారోగ్యంతో చూపును కోల్పోయాడు. పాటలు పాడటం, కొమరవెల్లి మల్లన్న, బీరప్ప, రాముడు, సీత , హనుమంతుని లాంటి పౌరాణిక గాథలను పాటల రూపంలో ధారాళంగా చెప్పడంలో వికాస్ ప్రావీణ్యం సంపాదించాడు. టీవీలో వచ్చే కార్టూన్ క్యారెక్టర్ల డైలాగ్స్ ను అచ్చు గుద్దినట్లు అనుకరించి చెప్పగలగడంలో దిట్ట. అయితే తన తండ్రికి రెండు కిడ్నీలు పాడై రెండేళ్ళుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు చెప్పాడు. ఈ నేపథ్యంలో ఆపన్నహస్తం అందిస్తున్న జగ్గారెడ్డిని కలసి సహాయం అడగాలని తన తల్లి, తాతయ్య, అమ్మమ్మ, పెద్దమ్మలతో కలిసి సంగారెడ్డికి వచ్చారు. తన కోసం, తన తండ్రి చికిత్స కోసం ఆరు లక్షల రూపాయలు అప్పుకాగా వడ్డీ లక్ష రూపాయలు అయ్యిందని ఆర్థిక సహాయం చేయాలని జగ్గారెడ్డిని వికాస్ కోరాడు. తన గాథవిన్న జగ్గారెడ్డి చలించిపోయాడు. పాటలు, పౌరాణిక గాథల్లోని పద్యాలను అలవోకగా చెప్పిన తీరును చూసి వికాస్‌ను అభినందించారు. తానే స్వయంగా యుట్యూబ్ ఛానల్ పెట్టుకుంటానని, తనకు మద్దతు ఇవ్వాలని జగ్గారెడ్డిని కోరాడు. వెంటనే కొత్త స్మార్ట్ ఫోన్ తెప్పించి ఇవ్వటమే కాకుండా యుట్యూబ్ ఛానల్ ఏర్పాటుకు సహకరిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. బాగా చదువుకుని భవిష్యత్తులో తాను కలెక్టర్ అవుతానని జగ్గారెడ్డికి తెలపడంతో కష్టపడి చదువుకుని కలెక్టర్ కావాలని, మీ కుటుంబాన్ని బాగా చూసుకోవాలని, అందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీనిచ్చారు. ఇకపై తమ ఇంట్లో జరిగే ప్రతీ కార్యక్రమంలోనూ పాటలు పాడేందుకు పిలిపిస్తానని జగ్గారెడ్డి చెప్పారు. అనంతరం స్వయంగా కారు ఏర్పాటు చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా కంటి చూపు పోయిన విద్యార్థికి తిరిగి చూపు వచ్చేందుకు ట్రీట్‌మెంట్ కోసం రూ.10 లక్షల ఆర్థిక సహాయం జగ్గారెడ్డి దంపతులు అందించారు. ఇలాంటి పేషెంట్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి వైద్య సహాయం అందేలా భవిష్యత్ లో చూస్తానని చెప్పారు.



### క్యాన్సర్ బాధితుల కన్నీరు తుడుస్తూ

సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేటకు చెందిన క్యాన్సర్ బాధితురాలు ఆమని వైద్య చికిత్స కోసం ఆ కుటుంబం పడుతున్న బాధలను తెలుసుకొని పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించారు. భర్త చనిపోయి ఇద్దరు పిల్లలతో బాధపడుతున్న ఆమని పరిస్థితిని తెలుసుకుని చలించిన జగ్గారెడ్డి, ఆమెకు ధైర్యం చెప్పారు. నిరపేద క్యాన్సర్ బాధితుల కష్టాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఇలాంటి నిరుపేద క్యాన్సర్ బాధితులకు అండగా నిలబడటానికి దాతలందరూ ముందుకు రావాలని ఆయన వినమ్రంగా విజ్ఞప్తి చేశారు. అలాగే సంగారెడ్డి నియోజకవర్గం తాళ్లపల్లి గ్రామానికి చెందిన హరి ప్రసాద్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు. పేద కుటుంబం కావడంతో వైద్యానికి డబ్బులు లేకోవడంతో రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారు. నా నియోజకవర్గంలో క్యాన్సర్ తో బాధపడే నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నానని, క్యాన్సర్ ట్రీట్ మెంట్ లక్షల రూపాయలతో కూడుకున్న వ్యవహారం కావడంతో పేదలు ఆర్థికంగా చితికిపోతున్నారని జగ్గారెడ్డి చెప్పారు. ఏదిఏమైనా తన నియోజకవర్గంలో క్యాన్సర్ బాధితులకు అండగా ఉంటానని కొండంత హామీనిచ్చారు.

### ఆధ్యాత్మిక రంగంలో తనదైన పాత్ర

మాస్ లీడర్‌గా, దానకర్ణుడిగా పేరు సంపాదించిన జగ్గారెడ్డిలో మరో కోణం కూడా ఉంది. అదే అధ్యా త్మక చింతన. సంగారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో ధార్మిక కార్యక్రమాలను చేపట్టారు. ముఖ్యంగా తాను పుట్టిన సంగారెడ్డిలో శ్రీ సీతారామ కళ్యాణం రోజున రామమందిరంలో అట్టహాసంగా ప్రతియేడు నిర్వ హించడం జగ్గారెడ్డికి అలవాటు. అలాగే బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అంతేగాకుండా జాతరలాంటి కార్యక్రమాల్లో యువతతో మమేకమై డ్యాన్సులు చేస్తూ ఉత్తేజపరుస్తారు. తనలో దాగివున్న కళాత్మకతను ఇలాంటి సందర్భాల్లో బయటపెడుతుంటారు. యువతను ఉత్సాహపర్చడమే కాకుం డా వారు పెడదోవ పట్టవద్దని, గంజాయి తాగితే నరాలు పనిచేయవని, ఎందుకు పనికిరాకుండా పోతారని సూచించారు. మద్యానికి కూడా దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులను బాధపెట్టకుండా మంచి భవిష్యత్తు కోసం యువత శ్రమించాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గంజాయితో పాటు మత్తుపదార్థాల జోలికి వెళ్లి తల్లిదండ్రులకు గుండెకోత మిగల్చవద్దని కోరారు.

### బాలికకు జగ్గారెడ్డి చేయూత..

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన సుష్మ 9 సంవత్సరాల వయస్సు లో అనారోగ్యానికి గురైంది. దసరా పండగ సందర్భంగా అమ్మమ్మ ఇంటికి వెళ్లిన సుష్మ అనుకోకుండా జరిగిన పొరపాటుతో చపాతీ పిండిలో చీమల మందు కలిసిన చపాతీ తిని తీవ్ర అనారోగ్యం పాలైంది. గత 9 ఏళ్ళుగా మంచానికే పరిమితమైంది. ఆర్థిక స్థోమత లేకపోవడంతో కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స అందించలేకపోయారు. తమ దీనస్థితిని గాంధీ భవన్ మీడియాకు చెప్పడంతో విషయాన్ని జగ్గారెడ్డికి మీడియా చేరవేసింది. విషయం తెలుసుకున్న జగ్గారెడ్డి బాలిక తండ్రి మహేష్ ను పిలిపించి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లో కార్పోరేట్ ఆసుపత్రిలో బాలిక చికిత్స కు సహాయం చేస్తానని హామీనిచ్చారు. డాక్టర్ చంద్రశేఖర్ తో మాట్లాడి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఎలాంటి వైద్యం చేస్తే పాప మళ్ళీ లేచి నడవగలదో చెప్పాలని సూచించడమే కాకుండా సర్జరీ లాంటి చికిత్స అవసరం అయితే తాను మరికొంత ఆరిక సహాయం చేయడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ మేరకు జగ్గారెడ్డి రూ.3 లక్షల ఆర్థిక సహాయం చేస్తూ దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంతేగాకుండా జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి పెళ్ళిలో సన్నాయి, గంగిరెద్దులను ఆడించినందుకు వారికి ఇతోదికంగా రూ.1.50 ఆర్థిక సాయం అందించారు.







# జిల్లాలో తగ్గిన డెంగ్యూ కేసులు

- సత్ఫలితాలు ఇస్తున్న జ్వర సర్వేలు
- అధికారుల అవగాహన కార్యక్రమాలు
- డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ నాగ నిర్మల



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా జిల్లాలో చేపట్టిన జ్వర సర్వే, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని జిల్లా వైద్యాధికారి (డిఎం అండ్ హెచ్ ఓ) డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాదిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గుముఖం పట్టిందన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధుల వ్యాప్తి చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. గత ఏడాది జూలై వరకు డెంగ్యూ కేసులు 236 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరంలో ఆగస్టు నెల చివరి వరకు 151 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి అన్నారు. జిల్లాలో జూలై నెలలో 38 ,511 ఇండ్లలో జ్వర సర్వే జరుపగా ఆగస్టు నెలలో 25,539 ఇండ్లలో జులసర్వే జరిపినట్లు సెప్టెంబర్ 11 వరకు సెప్టెంబర్ నెలలో 11,134 ఇండ్లలో జ్వర సర్వే కార్యక్రమం పూర్తయినట్లు డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గగా జ్వరం, డయేరియా కేసులు మాత్రం కొద్దిగా ఎక్కువగా నమోదవుతున్నాయని ఇవి మానసిక మరియు పర్యావరణ సంబంధిత సమస్యలకు సూచనగా డి ఎం అండ్ హెచ్ ఓ పేర్కొన్నారు. జిల్లాలో మలేరియా, జే ఈ చికెన్ గున్యా కేసులు చాలా తక్కువగా ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి సీజనల్ వ్యాధుల, జ్వరము, డయేరియా కేసులో నెలవారి మార్పులు గ్రాఫ్లను చూస్తే జూలై ఆగస్టు నెలలో డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా ఉండగా జ్వరం కేసులు మొత్తం సంవత్సరంలో స్థిరంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

- అమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో కళ్ళు, ఆరోగ్య పరీక్షలు
- ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు
- ముఖ్యఅతిథిగా పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి

**పటాన్ చెరు, సెప్టెంబర్ 13, (సిరి న్యూస్) :** నేడు ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భువన్ లో ఆమేదా ఆస్పత్రి సౌజన్యంతో మంజీర విజ్ఞాన కేంద్రం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఉచిత(కళ్ళు) వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంజీరా విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్, అబ్దుల్ బాసిత్, సుదర్శన్ రెడ్డిలు తెలిపారు, పటాన్ చెరు ఆమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ నిపుణులైన డాక్టర్ల బృందంచే కళ్ళు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరమును పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. పటాన్ చెరు పట్టణ ప్రజలు, కార్మికులు, కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# సేవాపక్ష కార్యక్రమం వర్క్ షాప్



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** పట్టణంలోని మంగల్ పేట్ లోని సంగమేశ్వర దేవస్థానంలో భారతీయ జనతా పార్టీ నారాయణఖేడ్ మున్సిపాలిటీ బూత్ అధ్యక్షుడు శక్తి కేంద్రాలు ఆప స్థాయి నాయకులతో సేవా పక్షం వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా నారాయణఖే పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఆత్మ నిర్వర్భారత్ వికసిద్భారత్ అంశాలపై కార్యక్రమాలు ఉంటాయని. స్వచ్ఛభారత్ శక్తి వి వికలాంగులకు సన్మానం తదితర అంశాలపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్. సేవా పక్షం కో కన్వీనర్ మేకల జ్ఞానేశ్వర్, సగనాకర్, ప్రధాన కార్యదర్శి సాయందర్, సురేష్, ఏకనాథ్,గైని రవి,కృష్ణ, లోకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల పని భారాన్ని తగ్గించాలి

- ఈ నెల 15న ధర్నాను విజయవంతం చేయాలి




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** ఏఎన్ఎంల పని భారాన్ని తగ్గించాలని కోటి లో ని కమీషనరేట్ ఆఫ్ హెల్త్ కార్యాలయం ముందు ఈ నెల 15న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆత్మకూర్ గ్రామం సదాశివపేట మండల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గోడ పత్రిక విడుదల చేసి అంటించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం ఏ రహమాన్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వం ఏఎన్ఎం ల పై పని భారం మోపడం సరికాదన్నారు. ఏఎన్ఎం లను ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన తో పాటు ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లను నమోదు చేయాలనీ ఇబ్బందులకు గురి చేయడం సరికాదు అని ఆయన ఆరోపించారు. ఏఎన్ఎంలు రోజుకు 14 గంటల డ్యూటీ చేయాల్సి వస్తుంద న్నారు. అలా చేయడం ద్వారా వారు బిపి షుగర్ స్పాండలైసిస్ లాంటి దీర్ఘకాలిక రోగాలకు గురవుతున్నారు ఆ సమస్య పరిష్కరించాలని అనేక రోజుల నుండి జిల్లా రాష్ట్ర అధికారుల దృష్టికి ఏమాత్రం పట్టించుకోవడం లేదు కావున తేనెల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో మెడికల్ అండ్ హెల్త్ కమిషనరేట్ కోటి కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున ఏఎన్ఎం తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ ఎన్ ఎం లు స్వరూప, ఉమా రాణి, యాదమ్మ, సంగీత, బి.జ్యోతి, ఎం.జ్యోతి, శారద, లతా, సంపూర్ణ పాల్గొన్నారు.

# ప్రజా నాట్య మండలి ముఖ్య కార్యకర్తల సమావేశం

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** సంగారెడ్డి మండల కేంద్రంలో సంఘం కేంద్ర కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగభూషణం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కై, పాటనై వస్తానని ప్రజా ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆటై పాటై పోరాటాల బాటై ముందుకు సాగుతుందన్నారు. మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కళాకారులకు వర్తింపచేయాలి. అర్హులైన కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలి. భవిష్యత్తులో మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజానాట్యమండలి అగ్రభాగాన ఉండి పని చేయాలని ఆయన కోరారు. అనంతరం ప్రజానాట్యమండలి మండల కన్వీనర్ గా బి.సుధాకర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, కే.నాగ భూషణం, సంతోష పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** నియోజకవర్గ లోని మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచకపోతే సమ్మె చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి అన్నారు. నియోజకవర్గంలో ఒకే మండలంలో వేరువేరు వేతనాలు కార్మికులకు ఇస్తున్నారని మిగతా వారికి పెంచకపోతే సమ్మెకు దిగుతామన్నారు. నాగలిగిద్ద మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచడంలో అధికారుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనీసం వేతనాలు పెంచే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు స్పందించకపోతే రానున్న కాలంలో సమ్మె చేయడానికి సిద్ధపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ మిషన్ భగీరథ కార్మికులు నగేష్ శివరాజ్, అశోక్, కాశీనాథ్, శంకరప్ప, మల్లికార్జున్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డిలో జాతీయ లోక్ అదాలత్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర తెలిపారు. రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడిన కేసుల వివరాలు క్రింద ఉన్నాయి. క్రిమినల్ కాంపౌండేల్ కేసులు - 3850, సివిల్ కేసులు - 22, మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు -21, విలువ రూ. 1,20,35000, ప్రీ లిటిగేషన్ కేసులు - 40, బ్యాంకు రికవరీ కేసులు -58, విలువ రూ. 42,43,736, సైబర్ క్రైమ్ కేసులు-93, విద్యుత్ చౌర్యం నిరోధక కేసులు - 238, విలువ రూ. 3,08,500, మొత్తం కేసులు -4334. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జి.భవాని చంద్ర జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సంగారెడ్డి, కే.జయంతి, జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి, జి.సునీత రవీంద్ర రెడ్డి, జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి సంగారెడ్డి, లావణ్య, నాల్గవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి, సంగారెడ్డి, తేజో కార్తీక్, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి, బి.సౌజన్య, జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,

దీప్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి, అనిత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి, కె.ధన లక్ష్మి, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సంగారెడ్డి, టి.దుర్గా రాణి, ప్రత్యేక మొబైల్ కోర్టు



న్యాయమూర్తి, సంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రభు ధాన్యం, గవర్నమెంట్ లీడర్ సంగారెడ్డి, సత్యనారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంగారెడ్డి, పద్మజా రాణి, జిల్లా రెవెన్యూ అధికారి, సంగారెడ్డి, సత్తయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సంగారెడ్డి, కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు,పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తారా ప్రభుత్వ కళాశాలకు 3300 పుస్తకాలు విరాళం

- **సుల్తాన్ చాంద్ పబ్లికేషన్స్ వారి సామాజిక సేవ అభినందనీయం**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి కి సుల్తాన్ చాంద్ పబ్లికేషన్ ట్రస్ట్ వారు సుమారు రూ.13 లక్షల విలువైన 3300 పుస్తకాలు విరాళంగా ఇవ్వడం జరిగిందని, ఈ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. సుల్తాన్ చంద్ బుక్ ట్రస్ట్ వారు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంత పెద్ద మొత్తంలో విలువైన పుస్తకాలను విరాళంగా అందజేయడం ఎంతో ఆనందకరమని, కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. తమ కళాశాలలో అన్నీ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా వివిధ పోటీ పరీక్షలకు కావలసిన అన్ని పుస్తకాలను విద్యార్థులకు పూర్తిగా అందుబాటులో ఉంచుతున్నామని, కళాశాలలోని లైబ్రరీ ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తెరిచి ఉంటుందని, ఈ సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలోని లైబ్రరీ సకల సదుపాయాలతో అన్ని వేళలా విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపినారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ డాక్టర్ హానాక్ ఆర్థర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా ప్రేరణ పొంది, తమ చదువులో ముందుకు సాగి, కనీసం కొంతమంది అయినా సివిల్ సర్వీసెస్, గ్రూప్ పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షల్లో అగ్రస్థానాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపినారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ అనిల్ కుమార్ విద్యార్థులకు పుస్తకాలను అందుబాటులో ఉంచడంలో చూపిన నిబద్ధతను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా, ఈ పుస్తకాలు కళాశాలకు అందించబడేలా సుల్తాన్ చంద్ పబ్లికేషన్స్‌తో సంప్రదింపులు ప్రారంభించి ముందడుగు వేసిన డాక్టర్ కరుణ కృషిని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఎస్.ఎస్. రత్న ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాత్ర దానం, మానవత్వపు బహుమతి

- **-ఆర్టీసీ మెదక్ రీజియన్ డైరెక్టర్ విజయ్ భాస్కర్**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్):** సామాజిక బాధ్యతలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), మెదక్ రీజియన్ లో నూతనంగా యాత్ర దానం అనే కార్యక్రమానికి సిద్ధమైందని మెదక్ రీజియన్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో అనాథలు, నిరాదరణ పొందిన వృద్ధులు, దివ్యాంగులు, పేద విద్యార్థులు పుణ్యక్షేత్రాలు, విజ్ఞాన విహార ప్రదేశాలు సందర్శించాలనుకుంటే ఆర్థిక .పరిస్థితుల వలన సాధ్యం కావడం లేదని ఆర్టీసీ గుర్తించింది. అలాంటి వారి కోరికలను నెరవేర్చడమే యాత్ర దానం ముఖ్య ఉద్దేశ్యమని రీజియన్ డైరెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం కింద దాతలు ఇచ్చే విరాళాల ఆధారంగా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించబడుతుంది. కిలోమీటర్ల ప్రాతిపదికన లగ్జరీ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎనిమిది డిపోల నుండి పంపే ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాతలు వ్యక్తిగతంగా, సంస్థల పేరుతో, లేదా తమ కుటుంబ సభ్యుల పేరిట విరాళాలు అందించవచ్చు. విరాళాల ద్వారా బస్సులు బుక్ చేసుకోవడానికి వారం రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీశైలం, అరుణాచలం, యాదాద్రి యాదగిరిగుట్ట వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సులు బుక్ చేసుకోవడం సాధ్యమవుతుంది. దాతలు సమాజానికి మానవత్వపు బహుమతిని అందించవచ్చు. సహచరుల పట్ల ప్రేమ, అనురాగాలను వ్యక్తం చేయడానికి యాత్ర దానం ఒక వేదికగా నిలుస్తుందని విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. దాతలు విరాళాలు ఇచ్చి ఆర్టీసీ యాత్ర దానం నిధిని బలోపేతం చేస్తే, మరింత మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమాజానికి అవసరమైన చోట ఆర్టీసీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రైవేట్ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- **ఉత్తమ ఉపాధ్యాయురాలు గా దివ్య వాణి, చందన**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 9 (సిరి న్యూస్ ):** ప్రైవేట్ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలల లో చక్కటి ప్రతిభను కనపరుస్తున్న ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం నాడు సన్మానించారు. అందులో భాగంగా పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదల లోని వివేకానంద గ్లోబల్ స్కూల్ పాఠశాల నుండి పి. దివ్య వాణి, చందన ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక చేయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చిమ్ముల మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ నందిని షత్పత్తి, ప్రిన్సిపల్ జ్యోతి నాయక్ నావరే సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులను పాఠశాలలో అభినందించారు. తోటి ఉపాధ్యాయులు సైతం శుభాకాంక్షలు తెలిపారు.





# పటాన్‌చెరులో 29న సద్దుల బతుకమ్మ

- అక్టోబర్ 2న దసరా పండుగ
- పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం
- ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య పండుగలు నిర్వహించుకోవాలి
- ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 13, (సిరి న్యూస్)** : పటాన్ చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29, సోమవారం రోజున, దసరా పండుగను అక్టోబర్ 2, గురువారం రోజున నిర్వహించు కోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీల పై స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 29 వ తేదీ, సోమవారం సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దసరా పండుగను అక్టోబర్ 2 వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజా రోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించు కోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, నరసింహచారి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం
- ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎంపీ రఘునందన్ రావు కితాబు
- నవ సమాజ నిర్దేశకులు గురువులు
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు సెప్టెంబర్,13, (సిరి న్యూస్):** నవ సమాజ నిర్దేశకులు గురువు లే అని పటాన్ చెరు శాసన సభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు పట్టణ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్ చెరు నియోజకవర్గ స్థాయి ప్రైవేటు పాఠశాల గురు పూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజి రెడ్డి . గత రెండు దశాబ్దాల కాలంగా ప్రతి ఏటా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ గురువులను సన్మానించడం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ , ప్రైవేటు, పాఠశాలల ఉపాధ్యాయుల కోసం గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రశంసించారు. నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.




# దేవుడు స్థలం చూపించాడు.. నేను వెళ్తున్నా!



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 13, (సిరి న్యూస్):** మండల పరిధి లోని ఇస్నా పూర్ ఇందిరమ్మ కాలనీ కీ చెందిన వీరేశ్ (22) అనే యువకుడు మూడు రోజుల కిందట దేవుడు రమ్మన్నాడు నేను వెళుతున్న అని చెప్పి మిస్సింగ్ అయ్యారనీ స్థానిక ఎస్ ఐ సుభాష్ తెలిపారు. ఇతను పాశ మైలారం ప్రాంతంలో ప్రైవేట్ కంపెనీలో ప్లంబర్ గా పని చేస్తున్నాడని అన్నారు. గత రెండు రోజులుగా అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. తన తముడు రోజు మాదిరిగా ఈ నెల 11 తేది నాడు ఉదయం 6.30 గంటలకు డ్యూటీకని ఇంటి నుండి బయలుదేరి నాడనీ అతని అన్న పిర్యాదు లో పేర్కొన్నారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో అన్న సెల్ ఫోన్ కు మెసేజ్ చేశాడు. తనకు ఒక డ్రీమ్ వచ్చిందనీ అక్కడ దేవుడు ఒక స్థలాన్ని చూపించాడు. అక్కడికి వెళ్తున్నా అని అన్నకు మెసేజ్ చేశారు. కంగారు పడిన అన్న వెంటనే ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. చేసేది లేక వీరేశ్ అన్న విఠల్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. విఠల్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సుభాష్ తెలిపారు.

# ఆనందోత్సవాల మధ్య బ్రహ్మోత్సవాలు జరుపుకోవాలి

- ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

<

గుమ్మడిదల, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్ ) : పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదల లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈనెల 23న ప్రారంభమై బ్రహ్మోత్సవాలపై చర్చించారు. బ్రహ్మోత్సవాల గోడపత్రికను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అదేవిధంగా సంప్రదాయ ప్రకారం జరుపుకునే బతుకమ్మ పండుగ గ్రామంలో మహిళలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి తెలిపారు. దేవీ నవరాత్రుల సందర్భంగా శివాలయంలో ఏర్పాటు చేసే దుర్గామాత విగ్రహ ఏర్పాటుపై సమీక్షించారు. దసరా పండుగ రోజు సాయంత్రం బస్టాండ్ ప్రాంతం వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమం అందరూ ఆనందంగా జరుపుకొని విజయవంతం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్తలు సుందరాచార్యులు, గ్రామ పురోహితులు శంకర్ శర్మ, మాజీ సర్పంచులు తులసీదాస్, నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి చుక్కయ్య, కోశాధికారి రవీందర్ రెడ్డి, ఆకుల ఆంజనేయులు, కాళ్ళ కంటి రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, సదానంద రెడ్డి, బాలరాజ్, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ధర్మకర్త భాస్కర్ గౌడ్, నర్సింలు, బక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# రాజీయే రాజమార్గం

- **లోక్ అదాలతో సత్వర న్యాయం**
- **లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు**
- **ఎం. హేమలత,జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**

నర్సాపూర్ సెప్టెంబర్ 13 (సిరి న్యూస్) మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నర్సాపూర్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి ఎం.హేమ లత పాల్గొన్నారు వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని అన్నారు కక్ష్యదారులు గ్రామీణ, ప్రాంతాలలో క్షణికావేశంలో ఇరు వర్గాలు తగదా పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే రాజీ చేయదగ్గ కేసులు ఇరు వర్గాలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చు కొని కలిసిమెలిసి ఉండాలి అందరి పట్ల ప్రేమానురాగాలతో ఉండడమే ఉత్తమం అన్నారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.రాఘవేందర్, పి.సుధాకర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది. లీగల్ సర్వీస్ న్యాయవాది బి.స్వరూపమని, లీగల్ సర్వీస్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ న్యాయవాది, న్యాయవాదులు ఇక్బాల్ జాఫర్,ఏ.శ్రీనివాస్, ఈ.సత్యనారాయణ, నాగరాజు ,కె.రాజు నాయక్, ఎం.డి.ఆరిఫ్ ఏ. సాయిరాం, జె.రవినాయక్, కోర్టు సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, పోలీస్ కోర్ట్ కానిస్టేబుల్స్, పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- **దర్శించుకున్న భక్తులు ఆలయాల వద్ద అన్నదానం**



కౌడిపల్లి సెప్టెంబర్ 13 ((సిరి న్యూస్ ) మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ఆలయం వద్ద ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దుల్పెట్ (ఎన్ఆర్ఐ లండన్ ) భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద పట్లోరీ బాలకిషన్ రావు,తిరుపతి రావు, లింబద్రి రావు కుటుంబ సభ్యులు (ఎన్నారై అమెరికా) అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన గరుబో యిన ఎల్లయ్య , ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదా న కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచ నాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.



## సొసైటీ సంఘం ఇన్చార్జిగా రాజ్ కిరణ్

**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 13 (సిరి న్యూస్): మండలంలోని మదూర్ సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా నర్సాపూర్ డివిజన్ అసిస్టెంట్ రిజిస్టర్ రాజ్ కిరణ్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. సొసైటీ చైర్మన్ పదవి కాలం ముగియడంతో తిరిగి పదవీకాలాన్ని పొదగించారు కానీ మాదూర్ సొసైటీ కి మాత్రం తిరిగి భాధ్యతలు అప్పగించలేదు. సీఈఓ కృష్ణ ఉన్నారు.**

# మహిళ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘ నాయకులు




**చేగుంట సెప్టెంబర్ 13,సిరి న్యూస్ :** చేగుంట మండల పరిదిలోని పొలంపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం చెరువులో పడి మృతి చెందిన కొండి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కులం పేరుతో దూషించిందని,మృతురాలి భర్త అంజయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తమ ఇంటి ముందు ఉన్న మురికి కాలువ శుభ్రంగా ఉండే విధంగా చూడాలని కార్యదర్శిని కొండి లక్ష్మి కోరగా, ఇద్దరు మధ్య గొడవకు దారితీ సింది, దీనితో పంచాయతీ కార్యదర్శి, స్రవంతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో మనస్థాపానికి గురైన లక్ష్మి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని అంజయ్య తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కార్యదర్శి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చైతన్య రెడ్డి తెలిపారు. కార్యదర్శి స్రవంతి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కార్యాలయం ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో బైఠాయించారు. శాఖాప రమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు, విషయం తెలుసుకున్న, తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ చిన్నరెడ్డి,చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాయిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, వారి గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి ఒక ఎకరా, వారి భర్త పై వచ్చేటట్లు చూస్తామని తాసిల్దార్ ఎంపీడీవో చెప్పడంతో, కుటుంబ సభ్యులు ధర్నాను విర మించారు, అనంతరం కుటుంబ సభ్యులకు దహన సంస్కరణలు తహసిల్దార్, ఎంపీడీవో 50వేల రూపాయల నగదు, అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, దళిత సంఘ నాయకులు తదితరులు,పాల్గొన్నారు

# వీధి కుక్కలు కోతులను కట్టడి చేసేది ఎవరు?

- **పట్టించుకోని సంబంధిత అధికారులు.!!**





శివంపేట్ సెప్టెంబర్ 13 (సిరి న్యూస్ ) శివంపేట మండల కేంద్రంలోని వీధి కుక్కలు మరియు కోతుల బెడదతో నిత్యం ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. వాటిని కట్టడికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసు కోకపోవడంతో ప్రజలపై నిత్యం దాడులు చేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడాల్సి వస్తుంది అని ఆవేదన చెందుతున్నారు. శివంపేట గ్రామంలో నిత్యం వివిధ వార్డులలో మరియు వీధులలో ఏదోచోట వీటివల్ల ప్రమాదాలకు గురవుతున్నారు.చికిత్స నిమిత్తం వివిధ ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందుతున్నారు.

**అధికారుల చర్యలు శూన్యం..!!**

కుక్కలు మరియుకోతుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధి కారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పలుచోట్ల కోళ్ల వ్యర్థాలు రోడ్డు ప్రక్కన ఇష్ట రాజ్యంగా వేస్తుండడంతో కుక్కలు వాటికి అలవాటు హై మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శివంపేట గ్రామస్తులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అప్రమత్తంగా ఉండాలి

- రానున్న 48 గంటల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు
- విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వాతావరణ ప్రతికూల ప్రభావంతో భారీ వర్షాలు కలెక్టర్
- నీటి ప్రవాహం ఉన్నచోట ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు
- దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కౌడిపల్లి సెప్టెంబర్ 13 ( సిరి న్యూస్ ) జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మంగళవారం కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల సిబ్బంది హాజరు పట్టికను , ఓపి రిజిస్టర్ , మందుల నిల్వ ల గదిని పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని బాధ్యత రాహిత్యంగా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న 48 గంటల్లో వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించిన మేరకు స్వీయ రక్షణ పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంజీర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని,సూచించారు. గడిచిన 15 రోజుల నుంచి అడపా దడప భారీ వర్షాలు కురుస్తున్నాయని లో లైన్ కాజు వేలు కల్వర్టులు, వరద ప్రవాహం ఉన్న వాటిని ప్రజలు దాటేయత్నం చేయొద్దని, దురదృష్టవశాత్తు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు ఉరుములు మెరుపులు వచ్చి పిడుగులు పడే అవకాశం ఉన్నప్పుడు చెట్ల కింద ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు.. వర్షాలు పెద్ద ఎత్తున ఉన్నాయి కాబట్టి ప్రజలకు సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవకు ఉండకుండా చూసుకుంటూ స్వీయ రక్షణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు









# కూతురును హతమార్చిన తల్లి అరెస్టు

- పోలీసుల అదుపులో నిందితులు
- రిమాండ్ కు తరలింపు
- డీఎస్పీ నరేందర్‌గౌడ్

**శివంపేట్, సెప్టెంబర్ 13 (సిరి న్యూస్)** చిన్నారిని హతమార్చి కాలువలో పూడ్చిపెట్టిన కేసును పోలీసులు చేధించారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లా శివంపేట్ మండలం శభాష్ పల్లికి చెందిన మమతను సిద్దిపేట జిల్లా వడ్డే పల్లికి చెందిన భాస్కర్ కు ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ఐదు సంవత్సరాల కుమారుడు చరణ్, మూడేళ్ల కూతురు తనుశ్రీ లు సంతానంగా ఉన్నారు. అత్తగారింటి వద్ద తగాదాలతో మమత పుట్టింటికి వెళ్ళింది, ఇదే క్రమంలో అదే గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ తో అక్రమ సంబంధం పెట్టుకుని అతనితో కలిసి గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం కనపర్రు లో నివాసము ఏర్పాటు చేసుకున్నారు. ఇదిలా ఉండగా మమత తల్లిదండ్రులు మే 27న పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు ఇద్దరు కానపర్రులో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వివాహేతర సంబంధానికి కూతురు తనుశ్రీ అడ్డుగా ఉందని జూన్ 4న రాత్రి సమయంలో వాహనంపై శభాష్‌పల్లి గ్రామ శివారులోకి తీసుకువచ్చి గొంతు నులిమి చంపి కొత్తకుంట సమీపంలో ఎవరు లేని సమయంలో పాతిపెట్టినట్లు విచారణలో తెలిపారని డీఎస్పీ తెలిపారు. నిందితులిద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నామన్నా రు. ఈ కేసును చేదించిన సీఐ రంగాకృష్ణ, శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్, గట్టేష్ లను డీఎస్పీ అభినందించారు.



# రైతన్నకు తప్పని తిప్పలు

- తెల్లవారుజాము నుండే క్యూ లైన్ లో రైతులు
- ఫెర్టిలైజర్ షాప్ ల వద్ద పడి కాపులు




**చేగుంట సెప్టెంబర్13(సిరి న్యూస్)** చేగుంట పట్టణంలో ఫెర్టిలైజర్ షాప్ ల వద్ద యూరియా కోసం తెల్లవారుజాము నుండే రైతులు క్యూ లైన్ లో నిలబడి యూరియా దొరుకుతుందో లేదోనన్న ఆందోళనలో సహనం కోల్పోతున్నారు. పాస్ బుక్కులు, చెప్పులు లైన్లో వందలాదిమంది రైతులు సీరియల్ కోసం ఉంచి వేచి చూస్తున్నారు. ఒకరికి ఒకరు తోసు వేసుకుంటు న్నారు. వరి నాట్లు వేసుకుని రెండు నెలలు గడుస్తున్న, ఇప్పటివరకు యూరియా కావలసినంత వేయకపోవ డంతో, పంట ఎదుగుదల లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి రెండు బస్తాలు ఇస్తే పొలాలకు సరి పోదని రైతులు ప్రశ్నిస్తున్నారు .ఉదయం నుంచి కుటుంబం మొత్తం వచ్చి లైన్లో నిలబడిన యూరియా మాత్రం దొరకటం లేదని వాపుతున్నారు... యూరి యా అందకపోతే రైతులుగా తీవ్రంగా ఆర్థికంగా నష్ట పోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి రైతులకు కావలసిన యూరి యాను సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## పోలీసుల సమక్షంలో యూరియా పంపిణీ

చేగుంట, మక్కరాజ్ పెట్ పట్టణంలోని మన గ్రోమోర్ వద్ద రైతులు ఏరియా కోసం రైతులు బారులు తీరడంతో ఒకరికొకరు తోసుకోవడంతో. స్థానిక ఎస్సైశ్రీ చైతన్య కుమార్ రెడ్డి , అదనపు బలగాలను,తన సిబ్బంది ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా,రైతులను సీరియల్ లో ఉంచి, ఒకరి, ఒకరిని పిలుస్తూ యూరియా పంపిణీ చేయించారు. టోకెన్లు ఇచ్చారు, యూరియా మర్చారు మక్కారాజ్ పెట్ గ్రామంలో గ్రామంలో యూరియా రావడంతో చుట్టుపక్కల గ్రామస్తులు, వరుసలో నిలబడి, టోకెన్లు తీసుకున్నారు, రాంపూర్,కన్యారం, గొల్లపల్లి,గ్రామానికి చెందిన రైతులు, చాకలి అశోక్, మాల రవి, రమేష్, వారికి ఏ ఈ ఓ కళ్యాణి 392, 393, 394, సీరియల్ నెంబర్ ప్రకారం, వారికి ఒక్కొక్క బ్యాగు రాసి టోకెన్ రసీదు ఇచ్చారు, తీరా వారి వరుసలో వచ్చేవరకు ఫర్టిలైజర్ షాప్ యజమాని స్వామి, యూరియా అయిపోయింది అని చెప్పి వారిని పంపించాడు, ఈ సందర్భంగా రైతులు మీడియాతో మాట్లాడుతూ మాకు అగ్రికల్చర్ ఆఫీసర్ కళ్యాణి, టోకెన్ ఇచ్చిన మాకు యూరియా అంద లేదని, మాకు వచ్చిన టోకెన్ నెంబర్ యూరియా పక్కదారి పట్టిందని వారు ఆవేద వ్యక్తం చేశారు, ఈరోజు 560 బస్తాల యూరియా వస్తే, మాకు ఇవ్వకుండా, వారు యూరియాఎక్కడ పోయింది,ఎవరికి అమ్మారు, అని ఆవేదన వ్యక్తం చేశారు,ఇక్కడ యూరియా పక్కదారి పట్టిందని వారు అన్నారు ఇప్పటికైనా ఇలాంటి ఫర్టిలై జర్ షాప్ యజమానిపై తగు చర్య తీసుకోవాలని రైతుల కోరారు.







# కనువిప్పు అనే కార్యక్రమం

**సిద్దిపేట, సిరి న్యూస్** పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం తేదీ: 12-09-2025 రాత్రి " "సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని "ఎన్సాన్ పల్లి, గ్రామంలో నిర్వహించడం జరిగింది త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో కూడా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఎక్కడికి వెళుతున్నారు ఎవరెవరితో తిరుగుతున్నారు ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి అడిక్షన్ సెంటర్లో చికిత్స మరియు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు ఇప్పుడే వస్తాము తక్కువ దూరం కదా అని హెల్మెట్ పెట్టుకోకుండా అశ్రద్ధ చేయవద్దు, రోడ్డు ప్రమాదం ఎవరికి ఎప్పుడు ఎలా జరుగుతుందో ఎవ్వరూ ఊహించలేరు, ఎంత పెద్ద రోడ్డు ప్రమాదమైన తలకు దెబ్బ తగలకుండా ఉంటే బతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు రోడ్డు విశాలంగా అయినందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతి నిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు, మంజుల, రాజమణి, వెంకటేష్ నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు ప్రజాప్రతి నిధులు, యువతి యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# చందలా పూర్ లిఫ్ట్ పనులు ప్రారంభించాలి

- ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి
- ఘన్ పూర్ పంప్ హౌస్ ప్రారంబానికి సిద్ధం చేయాలి..
- గోపులపూర్, కస్తూరి పల్లి చెక్ డ్యామ్ పనులు ప్రారంభించాలి..
- వచ్చే యాసంగి పంటకు శాశ్వత కాలువల నిర్మాణం చేపట్టాలి..
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమీక్షా

సిద్దిపేట, సిరి న్యూస్ : సిద్దిపేట నియోజకవర్గం లో ఈ సారి యాసంగి కి తలెత్తిన సమస్యలు వచ్చే వానకాలం, యాసంగి పంటకు ఉండకుండా చూడాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు.. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ సారి యాసంగి పంటకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తాయని, అధికారుల సమన్వయం తో తాత్కాలిక కాలువ ఏర్పాటు కావడం వలన కొంత ఇబ్బందులు తొలిగాయని వచ్చే యాసంగి పంట వరకు శాశ్వతంగా కాలువ ఏర్పాటు కావాలని అందుకు ప్రణాళికలు చెపట్టాలన్నారు. ఈ సారి 50వెల ఎకరాలకు సాగు నీరు ఇచ్చామని పెరిగిన ఆయకట్ట దృష్ట్యా Rd-7,Rd-8,Rd-9 కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలని రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ అనుసంధానం చేయాలని కోరారు.. నియోజకవర్గం లోని పెండింగ్ పనులు, పెండింగ్ కాలువ లు వెంటనే పూర్తి చేయాలాన్నరు.. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలని కోరారు, చందలా పూర్ లిఫ్ట్ పనులు వేంటనే ప్రారంభించాలని కోరారు, ఇర్కో డ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలి.. నంగునూర్ మండలం లోని ఘన్ పూర్ గ్రామం వద్ద నిర్మించిన ఘన్ పూర్ పంప్ హౌస్ పనులు చివరి దశలో ఉన్నాయ ని త్వరితగతి పూర్తి చేసి పంప్ హౌస్ ని అందుబాటులో కి తేవాలని. ఈ పంప్ హౌస్ పూర్ధి అవుతే వాగు అవుతలి గ్రామాల కు 3వేల ఎకరాలకు సాగు నిరందుతుందని చెప్పారు.. కస్తూరి పల్లి, గోపులా పూర్ చెక్ డ్యామ్ పనులు ప్రారంభం చేయాలని చెప్పారు , సిద్దిపేట నియోజకవర్గం లో పలు గ్రామాల సాగు నీటి సమస్యల అడిగి తెల్సుకున్నారు.. రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.





# తైబజార్ రద్దు..!

- హర్షం వ్యక్తం చేస్తున్న కూరగాయల రైతులు
- ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం...

**మెదక్, సెప్టెంబర్13(సిరిన్యూస్)** తైబజార్ వసూళ్లతో రైతులకు అనేక ఇబ్బంది కలిగిందని, మెదక్,రామాయంపేట మున్సిపాలిటీల్లో తైబజార్ రద్దు చేయడం సంతోషకరమని మాజీ కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ అన్నారు.తైబజార్ రద్దు నేపథ్యంలో శనివారం మెదక్ పట్టణం మార్కెట్ లో రైతులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొద్దుల రుక్మిణి కృష్ణ మాట్లాడుతూ..కూరగాయలు పండించే రైతులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తైబజార్ రద్దు చేశారని అన్నారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని మంచి లక్ష్యంతో ఎమ్మెల్యే ముందుకు వెళ్తున్నారని తెలిపారు.వరద వల్ల ఇబ్బందులు పడుతున్న దుప్ సింగ్ తండా వాసులకు నిత్యసర సరుకులు, కూరగాయలను అందించారని గుర్తు చేశారు.నియోజకవర్గంలోని ప్రజల,రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నరన్నారు.మెదక్, రామాయంపేట తైబజార్ వసూళ్లు రద్దు చేసినందుకు రైతులు వ్యాపారులు గిరిజనులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫోటో వీడియో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్

కొల్చారం సెప్టెంబర్ 13(( సిరి న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ఫోటో వీడియో గ్రాఫర్ల సమస్యను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ శనివారం నాడు గౌరవ ముఖ్యమంత్రిని కలసి రాష్ట్రంలో వీడియో ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయినట్లు మెదక్ జిల్లా ఆ సంఘం అధ్యక్షులు కంచి ఆనంద్ తెలిపారు జిల్లాలో రాష్ట్రంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం ఆవిరి మించిన తర్వాత ఏ ఒక్కసారి కూడా ముఖ్యమంత్రిని కలవలేకపోయారు అయినప్పటికీ చాలా కష్టపడి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్యమంత్రిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఈనెల ఫోటో ఎక్స్పో 19 నుండి జరగనున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.